క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపిక


విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ఖమ్మంఅర్బన్: స్కేటింగ్‌లో ప్రతిభ కనబరిచిన ఎస్‌ఎఫ్‌ఎస్ పాఠశాల విద్యార్థి కె.సుశ్రిత్ రెడ్డి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ మేరకు సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన అండర్–6 స్కేటింగ్ పోటీల్లో పాల్గొన్న సుశ్రిత్‌రెడ్డి రింక్–2 విభాగంలో 500 మీటర్ల రేసులో రజతం, రింక్–3 విభాగంలో 1,000 మీటర్ల రేసులో కాంస్య పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజారెడ్డి తెలిపారు. ఈ మేరకు విద్యార్థిని సోమవారం పాఠశాలలో అభినందించారు. కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ రాజారెడ్డి, తల్లిదండ్రులు వినోద్ రెడ్డి, లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితుడికి పరామర్శ

ఖమ్మంఅర్బన్: ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మారగాని వెంకటేష్ నివాసంలో ఆదివారం అగ్నిప్రమాదం జరగగా, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఆయనను పరామర్శించారు. ఘటన జరిగిన ఇంటిని పరిశీలించిన మంత్రి వివరాలు తెలుసుకున్నారు. ఖమ్మం మార్కెట్ చైర్మన్ యరగర్ల హన్మంతరావు, కార్పొరేటర్ కమర్తపు మురళి, సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి, నాగరాజు పాల్గొన్నారు. కాగా, అగ్నిప్రమాదానికి విద్యుత్ సరఫరాలో లోపం కారణం కాదని టౌన్–4 ఏఈ కె.అనంతప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటి మీటర్ సక్రమంగానే ఉండగా, సరఫరాలోనూ హెచ్చు తగ్గులు లేవని చెప్పారు.

నివాళి..

కామేపల్లి: మండలంలోని పింజరమడుగు గ్రామానికి చెందిన మాజీ డీసీసీబీ డైరెక్టర్ పగడారపు సత్యనారాయణ సోమవారం మృతి చెందగా పలువురు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, తోటకూరి శివయ్య, కిన్నెర నాగయ్య తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

పోగొట్టుకున్న ఫోన్లు అప్పగింత


ఫోన్లు గుర్తించి బాధితుడికి అందిస్తున్న సీఐ భానుప్రకాష్

ఖమ్మం అర్బన్: వివిధ ప్రాంతాల్లో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వ్యక్తులు పోర్టల్‌లో నమోదు చేయగా, వాటిని గుర్తించిన పోలీసులు తిరిగి అప్పగించారు. ఖమ్మంఅర్బన్ స్టేషన్ పరిధిలో ఇద్దరికి సోమవారం ఫోన్లు అప్పగించినట్లు సీఐ ఆర్.భానుప్రకాశ్ తెలిపారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కిష్కింధాపురి
వినోద	ఇలాంటి సినిమా మీరెప్పుడు చూసుండరు, బ్యూటీ, డెయాన్‌స్లాయర్
సాయిరాం	భద్రకాళి
ఆదిత్య	మిరాయ్
శ్రీనివాస	లిటిల్‌హార్ట్స్

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	30	బచ్చలికూర	4
వంకాయ	26		20
బెండకాయ	16	పాలకూర	3
పచ్చిమిర్చి	46		20
కాకర	36	చుక్కకూర	3
బోడ కాకర	120		20
బీర	40	తోటకూర	4
దొండ	48		20
పొట్లకాయ	30	గోంగూర	4
చిక్కుడు	50		20
గోరుచిక్కుడు	48	మెంతికూర	3
క్యాబేజీ	24		20
క్యాలీఫ్లవర్	35	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		40
చామగడ్డ	30	పుదీన	1
క్యారెట్	60		20
బీట్‌రూట్	42	-ఖమ్మం వ్యవసాయం	

మలుపులే హేతువులుగా..

ప్రమాదాలకు నిలయంగా మద్దులపల్లి రహదారి

- నాలుగులైన్ల విస్తరణతో ప్రమాదాలు తగ్గకపోగా పెరుగుతున్న వైనం


కోదాడ క్రాస్ వద్ద డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడిన లారీ (ఫైల్)

ఖమ్మంరూరల్: జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతుండటంతో వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రమాదాల్లో పలు వాహనాలు ధ్వంసం కావడం, మృత్యువాత పడటం, అంగవైకల్యం పాలు కావడంతో ఆయా కుటుంబాలకు తీరని వేదన కలిగిస్తోంది. నాలుగులైన్ల రోడ్డుగా విస్తరణ జరిగితే ప్రమాదాలు తగ్గుముఖం పట్టకపోగా పెరిగిపోతుండటంతో ఆందోళనకు గురిచేస్తోంది. ఈ మేరకు సూర్యాపేట నుండి ఖమ్మం గ్రీన్‌ఫీల్డ్ హైవే పరిధిలోని పాన్నేకల్ నుండి వరంగల్‌క్రాస్ రోడ్డు వరకు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి.

అనుమతులు లేకపోయినా ఓపెనింగ్..

పాన్నేకల్ దాటిన తర్వాత ప్రధాన మలుపు ఉంది. మద్దులపల్లి గ్రామ శివారు నుండి వరంగల్ క్రాస్‌రోడ్ వరకు మొత్తం నాలుగు మలుపులున్నాయి. వీటిని ఎన్‌హెచ్‌ఏఐ ప్రమాదాలు జరిగే ప్రాంతాలుగా గుర్తించింది. జాతీయ రహదారుల నిబంధనల మేరకు మలుపు వద్ద ఓపెనింగ్ ఏర్పాటుకు అనుమతులు లేకపోయినా మద్దులపల్లి వద్ద కొంతమంది నాయకుల ఒత్తిడి మేరకు ఏర్పాటు చేసినట్లు అందుకే ప్రమాదాలు జరుగుతున్నాయనే ఆరోపణలున్నాయి. గ్రీన్‌ఫీల్డ్ రహదారి మద్దులపల్లి వరకువచ్చి ఆగింది. మద్దులపల్లి నుండి కోదాడ క్రాస్ వరకు గతంలో వేసిన పాతరోడ్డుకు విస్తరణ వెడల్పు లేకుండా కేవలం డివైడర్లు మాత్రమే ఏర్పాటు చేశారు. దీంతో కోదాడ క్రాస్ రోడ్డు కూడా ప్రమాదాలకు నిలయంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాలను అరికట్టడానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

ఇటీవల పలు ప్రమాదాలు

ఈ మార్గంలో జనవరిలో పాన్నేకల్ వద్ద ద్విచక్ర వాహన ప్రమాదంలో ఖమ్మంకు చెందిన ఓ విద్యార్థి మృతి చెందాడు. అదే నెల చివరి వారంలో కోదాడక్రాస్ రోడ్ వద్ద జరిగిన ద్విచక్రవాహన ప్రమాదంలో తల్లంపాడుకు చెందిన ఓ వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. ఫిబ్రవరిలో ఆటోనగర్ వద్ద జరిగిన ప్రమాదంలో మరో వ్యక్తి మృతి చెందాడు. ఇటీవల మద్దులపల్లి వద్ద ఆగి ఉన్న లారీని ఆర్టీసీ బస్సు ఘటనలో బస్సు డ్రైవర్‌తో పాటు మరో 14 మందికి గాయాలయ్యాయి. ఇవి కేవలం కొన్ని ఉదాహరణలు మాత్రమే హైవే నుండి వచ్చిన వేగంతో మలుపుల వద్ద కూడా అదే వేగంతో రావడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి.


లారీని ఢీ కొట్టిన బస్సు(ఫైల్)

ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించాలి

- కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య


ఫిర్యాదులు స్వీకరిస్తున్న కమిషనర్ అభిషేక్

కేఎంసీ సమాచారం

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగర పాలక సంస్థలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఆయా ఫిర్యాదులను పరిశీలించిన కమిషనర్ వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు సమస్యలతో పాటు పౌర సేవల్లో ఎదురయ్యే ఇబ్బందులను ప్రత సోమవారం కేఎంసీ కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లో నిర్వహించే గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. సోమవారం మినహా మిగిలిన రోజుల్లో కేఎంసీలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల బాక్స్‌లో ప్రజలు తమ ఫిర్యాదులను వేయవచ్చని, వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు.

పారిశుధ్య పనులు పర్యవేక్షణ..

నగరంలోని పలు డివిజన్లలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య పరిశీలించారు. ఇంటింటి చెత్త సేకరణ, డ్రెయినేజీలను శుభ్రం చేయించడం వంటి పనులను పరిశీలించారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలను జేసీబీలతో తొలగించే పనులను వేగవంతం చేయాలని సంబంధిత జవాన్లను ఆదేశించారు.

ఓటర్ల జాబితా పరిశీలన..

కేఎంసీ కార్యాలయంలో ఖమ్మం పరిధిలోని ఓటర్ల జాబితాలోని పేర్లను వార్డు ఆఫీసర్లు పరిశీలన చేస్తున్నారు. 2002 నుండి ఇప్పటి వరకు ఉన్న ఓటర్ల జాబితాలో డబుల్ ఎంట్రీలు, మరణించిన వారి పేర్లు ఉంటే వాటిని పరిశీలన చేస్తున్నారు.

కిక్కిరిసిన ప్రభుత్వాస్పత్రి..


ఆస్పత్రి ఆవరణలో ఎదురుచూస్తూ..


ఇన్ పేషెంట్స్ గా నమోదు..

నేలకొండపల్లి: స్థానిక ప్రభుత్వాస్పత్రి రోగులతో కిటకిటలాడుతోంది. సోమవారం ఒక్క రోజే 396 మంది వివిధ వైద్య సేవల కోసం హాస్పిటల్‌కు వచ్చారు. మొత్తం 396 ఓపీ ఉండగా వారిలో 90 మంది ఇన్‌పేషెంట్స్ గా చేరారు. వీరికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంగళ, వైద్యాధికారి కె.రాజేష్ వైద్య సేవలు అందించారు. గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించటంతో ప్రజలు సీజనల్ వ్యాధులకు గురవుతూ ప్రభుత్వ వైద్యశాలకు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.

రైతుల సమస్యలపై ఆందోళన


ధర్నా చేస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: రైతుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండలకేంద్రంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సోమవారం ప్రజావాణిలో డిప్యూటీ తహసీల్దార్ సుధీర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్రానికి రావాల్సిన 9.91 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వం కావాలనే కోతలు విధిస్తూ వస్తుందని, ప్రస్తుతం పంటలకు యూరియా అవసరం బాగా ఉంటుందన్నారు. పంటలకు సరైన సమయంలో ఎరువు అందికపోతే దిగుబడులు పూర్తిగా తగ్గుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి పంటకు కనీసం మద్దతు ధర రూ.10వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలపై స్పందించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రేపాకుల శివలింగం, తిమ్మిడి హనుమంతరావు, నాయకులు బానోతు శంకర్, సోమనపల్లి వెంకటేశ్వర్లు, పులుగుజు వెంకటస్వామి. గోకినపల్లి వెంకన్న, గోకినపల్లి సరోజిని,గిరిబాబు, తాత హనుమంతరావు, బండి వీరయ్య, పోలేపొంగు ఉప్పలయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ కేడెట్ల స్వచ్ఛభారత్


పారిశుద్ధ్య పనులు చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

తిరుమలాయపాలెం: మండలంలోని ఎదుళ్లచెరువు గ్రామంలో పిండిప్రోలు కళాశాల యూనిట్ శీతాకాల ఎన్ఎస్ఎస్ శిబిరం సందర్భంగా విద్యార్థులు గ్రామంలోని వీధుల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. అనంతరం విద్యార్థులకు గ్రామీణ ప్రజల జీవన విధానం, ఆర్థిక, సామాజిక పరిస్థితులపై ఎన్ఎస్ఎస్ పీఓ నారాయణరావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యూనిట్‌కు కాంపాటి బాబురావు 50 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు భోజన ప్లేట్లు, గ్లాసులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, నేరడి సత్యం, బాబు, కమతం వెంకటేశ్వర్లు, కాంపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాల్సిందే..

నగరంలో సోమవారం ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ సీఐ ఆధ్వర్యంలో నంబర్ ప్లేట్ లేని వాహనాలు, మైనర్ డ్రైవింగ్, వాహనాలకు బుల్లెట్ సైలెన్సర్లు అమర్చి ఉన్న వాహనాలను సీజ్ చేశారు. వాహనదారులకు జరిమానా విధించారు.

\- స్టాఫ్ ఫొటోగ్రాఫర్


బుల్లెట్ వాహనం బీటింగ్‌ను పరిశీలిస్తున్న సీఐ

పీహెచ్‌సీ సమస్యలు పరిష్కరించాలి


డాక్టర్‌తో మాట్లాడుతున్న నాయకులు

రఘునాథపాలెం : మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.రాకేష్, పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు గోకినపల్లి లలిత డిమాండ్ చేశారు. ఈ మేరకు పీవైఎల్, పీవోడబ్ల్యూ సంఘాల బృందం మంచుకొండ పీహెచ్‌సీని సోమవారం సందర్శించి డాక్టర్ బాలకృష్ణతో సమావేశమై సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ రెగ్యులేషన్ పోస్టును భర్తీ చేయాలని, పేషెంట్ల అవసరాలకు అనుగుణంగా వార్డుల గదులను పెంచి, ఆస్పత్రి చుట్టూ ప్రహరీ, గేటు నిర్మాణం తక్షణమే చేపట్టాలన్నారు. రోజూ 80–120 మంది వరకు రోగులు వివిధ సమస్యలతో వస్తున్నందున వారికి అనుకూలంగా వార్డుల గదులను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ, పీవైఎల్ సంఘాల జిల్లా సహాయ కార్యదర్శి పి.శోభ, జైభరత్ డివిజన్ అధ్యక్షుడు ఇస్లావత్ రమేష్, ఇస్లావత్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీల్లో సిబ్బంది వేతనాలు పెంచాలి


హైదరాబాద్ వెళ్తున్న సిబ్బంది, నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: కేజీబీవీల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది వేతనాలు పెంచాలని టీయూసీఏ జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల అశోక్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లో జరిగిన ఆందోళనకు ఖమ్మం నుంచి కార్మికులు, నాయకులు బయలుదేరగా అశోక్ మాట్లాడారు. కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం చెల్లించడమే కాక రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ఖాళీ పోస్టులు భర్తీచేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు రాధమ్మ, మధుర, పుష్పలత, లక్ష్మి, నాగేంద్ర, కృష్ణవేణి, కోటిలింగం, జ్యోతి, చంద్రకళ, నాగలక్ష్మి, స్వప్న, అనసూర్య, ఆజాద్ ఉన్నారు.

అటుకుల బతుకమ్మకు పూజలు


కూసుమంచి: కోలాట ప్రదర్శనలతో విద్యార్థినులు


బతుకమ్మలతో మహిళలు..


ఖమ్మంఅర్బన్: ఇందిరానగర్‌లో..


బీఆర్ఎస్ కార్యాలయంలో..


బతుకమ్మలతో వస్తున్న మహిళలు


ఖమ్మంగాంధీచౌక్: విజయ్‌నగర్ కాలనీలో..

బతుకమ్మ వేడుకల్లో భాగంగా సోమవారం మహిళలు అటుకుల బతుకమ్మను పూజించారు. ఈ సందర్భంగా బతుకమ్మలను పూలతో పేర్చి చుట్టూ తిరుగుతూ పాటలు, కోలాటాలతో సందడి చేశారు. అటుకులను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం దగ్గరలోని చెరువులు, వాగులు, కాల్వల్లో నిమజ్జనం చేశారు.

\- సాక్షి నెట్‌వర్క్

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి


పార్టీ సభ్యత్వాలు అందజేస్తున్న గోపగాని శంకర్‌రావు

ఖమ్మం మామిళ్లగూడెం: పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపగాని శంకర్‌రావు కోరారు. ఈ మేరకు ఖమ్మంలో సోమవారం జిల్లా నాయకులు బట్టు రాజేందర్‌నాయక్ ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరగా వారిని శంకర్‌రావు సాదరంగా ఆహ్వానించి పార్టీ సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరాలంటే కోదండరాం నాయకత్వాన్ని బలోపేతం చేయాలని కోరారు. అనంతరం ముదిగొండ మండల అడహక్ కమిటీ కన్వీనర్‌గా పెరికిపల్లి ఎల్లయ్య, కో కన్వీనర్ గా రాతి కొండల రావుని నియమించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శరన్నవరాత్రులు ప్రారంభం

- మండపాల్లో కొలువుదీరిన అమ్మవారు
- ప్రత్యేక అలంకరణలు, పూజలు


కూసుమంచి: గట్టుసింగారంలో..

దేవీ శరన్నవ రాత్రులు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహాలను మంగళ వాయిద్యాలు, మేళతాళాలు, కోలాటాలతో నడుమ ఊరేగించి మండపాలకు ఆలయాలకు చేర్చి ప్రతిష్ఠ పూజలు నిర్వహించారు. అర్చకుల ఆధ్వర్యంలో పలువురు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారి మాలధారణ చేశారు. ఈ మేరకు నవరాత్రులు పూజలందుకునే అమ్మవారికి వివిధ అలంకరణలు చేసి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించేందుకు కమిటీలు అన్ని ఏర్పాట్లు చేసుకున్నాయి.

\- సాక్షి నెట్‌వర్క్


ఖమ్మంగాంధీచౌక్: జమ్మిబండపై పూజలు..


ఖమ్మం మామిళ్లగూడెం: బాలాత్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు..


తిరుమలాయపాలెం: ఎదుళ్లచెరువులో..


పాండురంగాపురంలో..


నేలకొండపల్లి: అప్పల నరసింహాపురంలో..


కామేపల్లిలో..